తిరుమల శ్రీ వేంకటేశ్వరునికి కోట్ల జపములో భాగముగా

# 23వ పర్యాయంగా 7 కోట్ల జప సమర్పణ!

శ్రీవారి కృపకు, ఆయన దివ్య ఆశీస్సులకు పాత్రులు కండి! ✦ శ్రీ వేంకటేశ్వరుని స్మరించండి, ఆరాధించండి. మీ కష్టనష్టములను దూరం చేసుకోండి! ✦ ఆపదలో స్మరించినంతనే గజమును మొసలిబారి నుండి రక్షించినవాడు. సర్వదా స్మరించే మనలను తప్పక రక్షిస్తాడు! ✦ గోరంత సేవకు కొండంత వరాన్నిచ్చే దయామయుడు! ✦ ఆపద మొక్కులవాడు! అనాథ రక్షకుడు! దీనజన బంధువు! జగద్రక్షకుడు! ✦ ఆయన నీడలో మనకు భయము లేదు!

తిరుమల శ్రీ వేంకటేశ్వరుని మహాత్మ్యాలతో, భక్తుల అనుభవాలతో మా నుండి వెలువడుతున్న 'శ్రీవేంకటేశం' మాసపత్రికను చదవండి! చందాదారులు కండి! స్వామివారి పవిత్ర పాదాలను (10''x8'') కానుకగా పొందండి!

✦ 2 సం|| రూ. 500/- ✦ 4 సం|| రూ. 1,000/- ✦ జీవిత చందా: రూ. 5,000/- ✦ పోషకులు: రూ. 10,000/-
✦ రాజపోషకులు:రూ. 50,000/- 'శ్రీవేంకటేశం' పేరు పైన ఎంఓ / క్రాస్ట్ చెక్ తీసి పీఠం అడ్రస్‌కు పంపండి. లేదా ఫోన్‌పే (phonepe), పేటీఎం (Paytm), గూగుల్ పే (Google pay) ద్వారా కూడా 93482 12354 నంబర్‌కు పంపవచ్చును.




## శ్రీ వేంకటేశ్వర దివ్య మహామంత్ర స్తూపము

(తిరుపతిలోని ఎస్.వి.డైరీ ఫామ్‌లో 21-9-2002 నాడు ప్రారంభించబడినది)


**SRI VENKATESHWARA MAHA MANTRA PEETHAM**

Sri Venkateshwara Pada Sevak: **Pullagurla Sai Reddy** (Govinda Das)
H.No. 1-1-53, Street No:1, Habsiguda, Hyderabad-500 007, **Ph:040-27175050**

**Website:** www.srivenkatesham.org **E-mail:** namo_venkateshaya@yahoo.com


తిరుమల శ్రీ వేంకటేశ్వరునికి కోట్ల జపములో భాగముగా
త్రయోవింశతి (23వ)పర్యాయంగా 7 కోట్ల జప సమర్పణ

# శ్రీ వేంకటేశ్వర దివ్య మహామంత్ర లిఖిత జపము

వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన|
వేంకటేశ సమో దేవో నభూతో న భవిష్యతి||








## శ్రీ వేంకటేశ్వర మహామంత్ర పీఠం

ఇ.నెం. 1-1-53, వీధి నెం.1, హబ్సీగూడ, హైదరాబాద్ - 500 007. ఫోన్: 040-27175050

శ్రీ వేంకటేశ్వర పాద సేవకులు: **పుల్లగూర్ల సాయిరెడ్డి** (గోవిందదాసు)


పేరు:శ్రీ / శ్రీమతి____________________ గోత్రం:__________
చిరునామా:______________________________
________________________________________
____________________ వ్రాసిన జప సంఖ్య:__________

(పూర్తి వివరాలు లోపలి కవరు పేజీ చూడండి)

## సంకల్పము

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి యొక్క కరుణా కటాక్షములకు అందరూ పాత్రులు కావాలనే ఉద్దేశంతో 'శ్రీ వేంకటేశ్వర దివ్య మహామంత్ర లిఖిత జపము' పుస్తకమును భక్తులకు ఉచితముగా అందజేయడమైనది. ప్రతి భక్తునిచే కనీసం 1008 సార్లకు తక్కువ కాకుండా ఏడు కోట్ల జపమును వ్రాయించి ఒక పవిత్రమైన రోజున తిరుపతిలో కొండపై ఇట్టి పుస్తకములను శ్రీవారి పాదములకు నివేదించి, ఎస్.వి. డెయిరీ ఫామ్ ఆవరణలో జప హోమాదులు నిర్వహించి 'శ్రీ వేంకటేశ్వర దివ్య మహామంత్ర స్థూపము'లో స్వామివారికి సమర్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమము చేపట్టడం జరిగింది.

### -: నిబంధనలు :-

1. ఈ మహామంత్రాన్ని వ్రాయుటకు ముందు మీ మనస్సులోని కోరికలను శ్రీవారికి నివేదించి, మనసారా ధ్యానిస్తూ, నోరారా పలుకుతూ వ్రాయండి. మననం, స్మరణం స్వామివారికి ప్రియం.
2. ఈ మంత్రమును కుల, మత భేదములు లేకుండా అందరూ వ్రాయవచ్చును. మన ఆచార వ్యవహారాల ప్రకారం అర్హతలేని సమయములలో వ్రాయరాదు.
3. ఈ మంత్రమును ఎక్కువగా వ్రాయదలచినవారు ఇతర నోటు పుస్తకములలో, లేదా మా నుండి క్రొత్త పుస్తకమును పొంది వ్రాయవచ్చును.
4. ఈ పుస్తకమును తపాలా ద్వారా పొందగోరు వారు పోస్టు ఖర్చుల నిమిత్తం రూ. 5/- M.O. ద్వారా (పుస్తకము ఒక్కంటికి) శ్రీ వేంకటేశ్వర మహామంత్ర పీఠం చిరునామాకు పంపి పొందగలరు. (ఫోన్‌పే (phonepe), పేటీఎం (Paytm), గూగుల్ పే (Google pay) ద్వారా కూడా 93482 12354 నంబర్‌కు పంపవచ్చును).
5. ఈ పుస్తకమును పొందిన వెంటనే వ్రాయుట ప్రారంభించి 45 రోజులలో 'శ్రీ వేంకటేశ్వర మహామంత్ర పీఠం, ఇ.నెం. 1-1-53, వీధి నెం. 1, హబ్సీగూడ, హైదరాబాద్-500 007' చిరునామాకు మాత్రమే నేరుగా గాని, పోస్టు / కొరియర్ ద్వారా గాని పంపగలరు. జప సమర్పణోత్సవ కార్యక్రమ వివరాలతో పాటు ఆహ్వాన పత్రము అందజేయుటకు వీలుగా స్వంత చిరునామా కలిగి రూ. 5/- స్టాంపు అతికించిన కవరును జతపరచి పంపగలరు.
6. ఈ మహామంత్రమును వ్రాయునపుడు మీలో కలిగిన అనుభూతులను దయచేసి మాకు వ్రాసి పంపగలరు. ప్రోత్సాహకరంగా ఉన్నవి మా నుండి వెలువడుతున్న 'శ్రీవేంకటేశం' మాసపత్రికలో ప్రచురించుదుము.
7. మీరు వ్రాయవలసిన దివ్య మహా మంత్రం **'ఓం నమో వేంకటేశాయ'.**

గమనిక:

1. స్వామి జప మంత్రాన్ని వ్రాయుటకు నిర్దేశించిన ఈ పుస్తకమును దయచేసి ఇతరత్రా వాడకూడదు. మరియు మీ వద్ద ఎక్కువ రోజులు ఉంచుకోకూడదు.
2. మేము శ్రీవారికి 2002 నుండి ప్రతి సంవత్సరం సమర్పింపదలచిన 7 కోట్ల జపములో, ప్రతి సంవత్సరం పాల్గొని శ్రీవారి కృప, ఆశీస్సులను సంపూర్ణంగా పొందగలరని ప్రార్థన.

|| శ్రీనివాసో రక్షతు ||

**ఈ కార్యక్రమం గురించి పూర్తి వివరాలకు సంప్రదించండి: 093482 12354**

## ఓం నమో వేంకటేశాయ!

శ్రీ వేంకటేశ్వరుడు, ఈ కలియుగంలోని మానవుల కష్ట నష్టాలను తొలగించి సుఖశాంతులను ప్రసాదించే ప్రత్యక్ష దైవం. మనం చేసిన 'పాపాలను' నశింప చేసే పరమాత్ముడు.

కృతేతు నారసింహో భూత్, త్రేతాయాం రఘునందనః|
ద్వాపరే వాసుదేవశ్చ, కలౌ వేంకట నాయకః||

శిష్ట రక్షణ, దుష్ట శిక్షణకై కృతయుగంలో నారసింహమూర్తిగానూ, త్రేతాయుగంలో శ్రీరామునిగానూ, ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగాను అవతరించిన భగవంతుడు ఈ కలియుగంలో శేషాచలంపై శ్రీ వేంకటేశ్వర స్వామిగా అవతరించినాడు.

శ్రీనివాసం, దేవదేవం, శరణాగత వత్సలమ్|
ప్రత్యక్ష దైవతం శాంతం, ధ్యాయేద్వేంకటనాయకమ్||

ప్రత్యక్ష దైవము, శాంతస్వరూపుడైన ఆ శ్రీనివాసుని శరణాగతి వేడిన వారిని మనఃపూర్వకముగా ధ్యానించిన వారిని అన్నివేళలా సంరక్షిస్తాడు.

స్మరణాత్సర్వపాపఘ్నం, స్తవనాదిష్ట వర్షిణమ్|
దర్శనాన్ముక్తిదం చేశం, శ్రీనివాసం భజే నిశమ్||

ఆ స్వామిని స్మరిస్తే చాలట! పాపాలన్నీ పోతాయి. ఆ దేవని కీర్తిస్తే చాలట కోరికలన్నీ తీరుతాయి. ఆ దేవ దేవుణ్ణి కనులారా దర్శిస్తే చాలట! ముక్తి కలుగుతుంది. అటువంటి శ్రీనివాస భగవానుని నిత్యము పూజిస్తాను.

వినా వేంకటేశం ననాథో ననాథః, సదా వేంకటేశం స్మరామి, స్మరామి|
హరే వేంకటేశ ప్రసీద, ప్రసీద, ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ, ప్రయచ్ఛ||

శ్రీ వేంకటేశ్వరుడు తప్ప వేరు దిక్కు ఎవ్వరును లేరు, ఎల్లవేళలా శ్రీ వేంకటేశ్వరునే స్మరిస్తాను. శ్రీహరీ! శ్రీ వేంకటేశ్వరా! ప్రసన్నుడవగుము, ప్రీతినిమ్ము.

పూర్వ జన్మలో మనము ఎవ్వరమో, ఏమి చేసామో మనకు తెలియదు. వచ్చే జన్మలో మనం ఏమవుతామో ఏం చేస్తామో కూడా మనకు తెలియదు. ఈ జన్మలో మటుకు మనము మానవులము! కనీసం ఈ జన్మలోనైనా ఈ దేవ దేవుడైన శ్రీ వేంకటేశ్వరుణ్ణి తనివితీరా స్మరించి, ఆరాధించి ఆ స్వామి యొక్క అపారమైన కరుణా కటాక్షాలకు, అనుగ్రహానికి పాత్రులమవుదామనే ఉద్దేశంతో ఈ కార్యక్రమును చేపట్టితిమి.

శ్రీ వేంకటేశ్వర అనుగ్రహ ప్రాప్తిరస్తు